'బాల సాహిత్య' సమ్మేళనంలో పాల్గొనాలి

ముస్తాబాద్, ఏప్రిల్ 13: తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో మే 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే బాలసాహిత్య సమ్మేళనంలో విద్యార్థులు పాల్గొనాలని పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జే చెన్నయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో తెలుగు భాషా వికాసం, బడి పిల్లల్లో రచనాభిరుచి పెంపొందించడం, పత్రికల్లో బాలల రచనలకు ప్రచురణావకాశాలు, కథలు చెప్పడంలో మెళకువలు, సంగీతం, నృత్యం, నాటకం, చిత్రలేఖనం, శిల్పం వంటి లలిత కళలపై ప్రాథమిక అవగాహన సదస్సులు జరుగుతాయన్నారు. ప్రతినిధులుగా పాల్గొనేవారు ఈ నెల 30లోగా 9603727234 నంబర్‌కు వాట్సాప్ ద్వారా వివరాలు పంపించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ మరాటి మల్లేశం, S/o. దుర్గయ్య, వెంకట్రావుపల్లె గ్రామం, నర్సింగపూర్, బోయినిపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం దీని యొక్క విస్తీర్ణం: 136.73 చ॥గ॥, దీని యొక్క సర్వేనెం. 338ఇ, వెంకట్రావుపల్లె గ్రామం, నర్సింగాపూర్, బోయినిపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 13-04-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- పెన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ ఇటికల మల్లేశం, S/o. మైసయ్య, తంగళ్ళపల్లి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన H.No. 6-27 కి చెందిన ఖాళీస్థలం భాగం, తంగళ్ళపల్లి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనభాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు.కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 13-04-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- పెన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.
వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All
WANTED
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పడకేసిన ప్రగతి

- పల్లెలోకి రాని ప్రత్యేకాధికారులు
- వెలగని వీధిదీపాలు
- రోడ్లపైనే మురుగునీరు
- ఇబ్బందిపడుతున్న ప్రజలు

గత ఫిబ్రవరి ఒకటో తేదీన సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. గ్రామ పంచాయతీల పరిధిలో జరుగుతున్న అభివృద్ధిని నిత్యం పర్యవేక్షించి, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని వీరికి విధులు కేటాయించింది. ఒక్కో అధికారికి మూడు, నాలుగు గ్రామ పంచాయతీల బాధ్యతలు అప్పగించింది. నిత్యం అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైంది. పారిశుధ్యం లోపించడం, వీధి లైట్ల నిర్వహణ సరిగా లేకపోవడం, పల్లె ప్రకృతి వనాలు, హరితహారం మొక్కలు, నర్సరీలు ఎండిపోవడంతో పల్లెల్లో ప్రగతి పడకేసింది. దీంతో ప్రజానీకం ఇబ్బందిపడుతున్నది.

- కోనరావుపేట, ఏప్రిల్ 13

కోనరావుపేట మండల కేంద్రంలో రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామపాలన సజావుగా సాగేలా వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులను ప్రత్యేకాధికారులను నియమించింది. వీరు గ్రామ పంచాయతీల పరిధిలో అభివృద్ధి నిత్యం పర్యవేక్షించి, ప్రజల సమస్యలను పరిష్కరించాలి. కానీ కొందరు ప్రత్యేకాధికారులు తమ శాఖకు చెందిన విధులను మాత్రమే నిర్వర్తిస్తున్నారు. వారికి కేటాయించిన గ్రామాలను సందర్శించక పోవడంతోపాటు గ్రామ పంచాయతీ పాలన మాకేం తెలుసునంటూ గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. దీంతో పచ్చదనం, పరిశుభ్రతతో కళకళలాడిన పల్లెల్లో సమస్యలు తిష్టవేశాయి.

కంపుకొడుతున్నకాలనీలు

పలు గ్రామాలలో పారిశుధ్య సమస్య నెలకొన్నది. మండల కేంద్రంలో మురుగు కాల్వలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నది. బావుసాయిపేటలో ప్రధాన రోడ్డు వెంబడి నూతనంగా మురుగు కాల్వ నిర్మించి వదిలేశారు. అందులో చెత్తాచెదారం పేరుకుపోయి కంపుకొడుతున్నది. వీధి లైట్లు పూర్తిగా వెలగకపోవడంతో మారుమూల గ్రామాలన్నీ చీకటిమయంగా మారాయి.

28జీపీలు.. 13మందే ప్రత్యేకాధికారులు

మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉండగా, ప్రభుత్వం మాత్రం 13మందిని మాత్రమే ప్రత్యేకాధికారులను నియమించింది. రెండు, మూడు గ్రామాలకు ఒక ప్రత్యేకాధికారికి బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో కొందరు గ్రామాలను సందర్శిస్తుండగా, మరికొందరు అసలు గ్రామాలకు వెళ్లకపోవడం విమర్శలకు తావిస్తున్నది. దీంతో గ్రామపంచాయతీ పాల న అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం ప్రత్యేకాధికారికి, కార్యదర్శికి కలిపి చెక్‌పవర్ ఇవ్వడంతో కార్యదర్శులు పనులు పూర్తిస్థాయిలో నిర్వహించలేకపోతున్నారు. ఇదిఇలా ఉండ గా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు గ్రామపంచాయతీలకు సరిపోకపోవడంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవ చూపి, గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



వీధి లైట్లు వెలగకపోవడంతో చీకటిమయమైన బావుసాయిపేట గ్రామంలోని ఓ కాలనీ

నేడు అంబేద్కర్ జయంత్యుత్సవాలు

కలెక్టరేట్, ఏప్రిల్ 13: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంత్యుత్సవాలను ఆదివారం జిల్లా ప్రభుత్వ ప్రధాన దవాఖాన ఎదుటగ గల అంబేద్కర్ విగ్రహం వద్ద కలెక్టర్ అనురాగ్ జయంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ శాఖల ఉన్నతాధికారులు, దళిత సంఘాల నాయకులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం

రూరల్ సీఐ కార్యాలయంలో గంజాయి విక్రేతల అరెస్ట్ చూపి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నాగేంద్రాచారి

- వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి
- రెండు కిలోల గంజాయి స్వాధీనం
- ఐదుగురి నిందితుల అరెస్ట్

వేములవాడ, ఏప్రిల్ 13: గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని, మహమ్మారిని దారిదాపుల్లోకి రాకుండా తరిమికొడదామని వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి పిలుపునిచ్చారు. వేములవాడ రూరల్ సీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో గంజాయి విక్రేతల అరెస్ట్ చూపించి, అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వేములవాడ పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురిని అరెస్టు చేశామని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్యామ్ దివాకర్, వేములవాడకు చెందిన మల్లికార్జున్, మర్రిపల్లి సురేశ్, కామారెడ్డికి చెందిన కట్కూరి భాను, మంచిర్యాల చెందిన పరికిపండ్ల అన్వేశ్ అలియాస్ బన్నీ నుంచి దాదాపు రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, ఐదుగురిని అరెస్టు చేశామన్నారు. మరికొందరు పరారీలో ఉండగా, వారిని త్వరలో పట్టుకుంటామని చెప్పారు. చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుళ్లు రాజశేఖర్, తిరుపతి, శంకర్, గోపాల్, సతీశ్‌కు నగదు రివార్డులు అందించారు.

గంజాయి నిర్మూలనకు సహకరించండి

వేములవాడలో గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలు సహకరించాలని వేములవాడ డీఎస్పీ నాగేంద్రాచారి కోరారు. గంజాయి విక్రేతల సమాచారం తెలిస్తే వెంటనే సెల్ నంబర్ 8712656412కి సమాచారం అందించాలన్నారు. సమావేశంలో వేములవాడ పట్టణ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి, అంజయ్య, ఏఎస్ఐ మల్లయ్య ఉన్నారు.

చిన్నారులకు వ్యాక్సినేషన్ తప్పనిసరి

పీహెచ్‌సీలో సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సుమన్‌మోహన్‌రావు

చందుర్తి, ఏప్రిల్13: చిన్నారుల ఆరోగ్యం కోసం వ్యాక్సినేషన్ తప్పనిసరి చేయించాలని జిల్లా వైద్యాధికారి సుమన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు తిమ్మాపూర్, లింగంపేటలోని సబ్‌సెంటర్లను సందర్శించారు. ప్రతినెల చిన్నారులకు వ్యాక్సినేషన్ అందేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. టీకాల పనితీరుపై అవగాహన కల్పించారు. సకాలంలో విధులకు హాజరై, మెరుగైన సేవలు అందించాలన్నారు. ఇక్కడ వైద్యాధికారి సంపత్‌కుమార్ ఉన్నారు.

చికెన్ వద్దు.. చేపలే ముద్దు

రోజురోజుకూ చికెన్ ధరలు పెరుగుతుండడంతో మాంసహారులు చికెన్‌కు బదులు చేపలు కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్నారు. శుక్రవారం ఎల్లారెడ్డిపేటలో, శనివారం గొల్లపల్లిలో జరిగిన వారసంతల్లో చేపలు కొనేందుకు భారీగా గుమిగూడారు. చికెన్ ధర కిలోకు రూ.300కి చేరుకోగా, చేపలు కిలోకు రూ.130 మాత్రమే ఉండడంతో ఎక్కువ మంది చేపలు కొనేందుకు మొగ్గు చూపుతున్నారు.

- ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13

ఎల్లారెడ్డిపేటలో చేపలు కొంటున్న ప్రజలు

వైభవంగా శ్రీరామనవమి

నవరాత్రోత్సవాలు

వేములవాడ టౌన్, ఏప్రిల్ 13: వేములవాడ రాజన్న ఆలయంలో శ్రీరామనవమి నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా ఐదో రోజు శనివారం ఉదయం స్వామివారికి స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. రాత్రి అనుబంధ దేవాలయమైన శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. రాత్రి నిర్వహించాల్సిన పెద్దసేవ ఊరేగింపును వాతావరణం అనుకూలించకపోవడంతో రద్దు చేశారు.

బాలసాహితీవేత్తకు అస్సాం బిహువన్ అవార్డు

మోహన్‌కు అవార్డు అందిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు మనిదీప్‌దాస్, కార్యదర్శి బిభాష్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): బాలసాహితీ వేత్త, కవి డాక్టర్ పత్తిపాక మోహన్ బిహువన్ అవార్డును అందుకున్నారు. శనివారం బెంగుళూరులో అస్సాం అసోసియేషన్ ఆధ్వర్యంలో అస్సాం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. అస్సాం, తెలంగాణ సాహిత్యానికి గుర్తుగా పత్తిపాక మోహన్‌కు అస్సాం అసోసియేషన్ అధ్యక్షుడు మనిదీప్‌దాస్, కార్యదర్శి బిభాష్, హాజరికల చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఆయన అవార్డు అందుకోవడంపై పద్మశాలీ సంఘం ప్రతినిధులు బోడ రవీందర్, సిరిసిల్ల తిరుమలేశ్, తిరుపతి హర్షం వ్యక్తం చేశారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

ముస్తాబాద్, ఏప్రిల్ 13: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జడ్పీటీసీ గుండం నర్సయ్య సూచించారు. తుర్కపల్లిలోని కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించి, మాట్లాడారు. వాతావరణ మార్పుల దృష్ట్యా వెంటనే కొనుగోళ్లు చేపట్టాలన్నారు. రైతులు మ్యాచర్ వచ్చేవరకు ధాన్యాన్ని ఆరబెట్టి పొల్లు లేకుండా చూడాలని కోరారు.

₹1.19లక్షలు సీజ్

రుద్రంగి, ఏప్రిల్ 13: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద శనివారం ₹1,19,000 నగదును పోలీస్ సిబ్బంది సీజ్ చేసినట్లు ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు. కోరుట్ల నుంచి వేములవాడ వైపు వెళ్తున్న ఓ వాహనాదరుడు కారులో ₹61వేలు, ద్విచక్ర వాహనదారుడు ₹58వేలు తీసుకెళ్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ చెప్పారు. కోడ్ ఉన్నందున ఎవరైనా ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సేవాభావం అభినందనీయం

ముస్తాబాద్, ఏప్రిల్ 13: కొండాపూర్‌కు చెందిన నాకెల్లి దేవానంద్ ₹50వేలతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు. అడిగిన వెంటనే సీసీ కెమెరాలు వితరణ చేసిన దేవానంద్‌ను గ్రామస్తులు అభినందించి, సన్మానించారు. ఇక్కడ గ్రామస్తులు, పలు సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

నిరుపేద యువతి పెండ్లికి చేయూత

ప్రమీల కుటుంబానికి నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

రుద్రంగి, ఏప్రిల్ 13: మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్ల ప్రమీల పెండ్లికి పూర్వ విద్యార్థులు చేయూతనందించారు. ఆదివారం వారు ప్రమీల ఇంటికెళ్లి కుటుంబసభ్యులకు రూ.10వేలు అందించారు. ఇక్కడ గడప వేణు, అల్లూరి గంగారెడ్డి, పడాల సవన్, ఎల్లా గంగాధర్, కాదాసు మహేందర్, తర్రె శ్రీనివాస్, మరిగడ్డ నరేశ్, బైరెడ్డి నరేశ్, మ్యాకల రాజేందర్, ఎల్లేశ్వరం అనిల్, కాదాసు లక్ష్మణ్ ఉన్నారు. అలాగే జడ్పీటీసీ గట్ల మీనయ్య తనవంతుగా కూలర్ వితరణ చేశారు.

బెల్టు షాపులపై ముమ్మర దాడులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13: బెల్టుషాపులపై పోలీసులు ముమ్మర దాడులు నిర్వహించారు. బండలింగంపల్లికి చెందిన మహేశ్ అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో శనివారం అతడి ఇంటిలో సోదాలు చేశారు. 11క్వార్టర్ సీసాలు లభ్యమైనట్లు ఏఎస్ఐ కిషన్‌రావు తెలిపారు.

ఘనంగా ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవం

కోనరావుపేట, ఏప్రిల్ 13: మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై విద్యార్థులు బంజారా నృత్యాలతో అలరించారు. రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఇక్కడ హెచ్ఎం గీతాభవాని, ఉపాధ్యాయులు ఉన్నారు.

మనోహర్‌రెడ్డి పరామర్శ

కౌశిక్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మనోహర్‌రెడ్డి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 13: మర్రిపల్లికి చెందిన రాచర్ల సాయికృష్ణకౌశిక్ (22) బావిలో పడి మృతిచెందగా, బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కౌశిక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఎంపీపీ బండ మల్లేశం, బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు గొస్కుల రవి, నాయకులు హన్మాండ్లు, సంజీవ్, వెంకటేశ్, ప్రవీణ్, రాజేశం, దేవయ్య, శ్రీనివాస్, గంగాధర్ ఉన్నారు.

విదేశీ విద్యపై అవగాహన

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 13: విదేశాల్లో విద్యనభ్యసించేందుకు జియో 7 ప్లై సొల్యూషన్ సంస్థ ఆధ్వర్యంలో అవకాశాలు కల్పించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ముఖరమ్ మహ్మద్ పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని ఓ హోటల్‌లో శనివారం గ్రాండ్ స్టడీ అబ్రాడ్ ఫేయిర్ పేరిట విద్యార్థులకు అవగాహన కల్పించి, స్పాట్ అడ్మిషన్లు తీసుకున్నారు. యూకే, యూఎస్, కెనడా, న్యూజిలాండ్, జార్జియాతోపాటు పలు దేశాల యూనివర్సిటీల ప్రతినిధులు హాజరుకాగా, విద్యార్థులు ఆయా యూనివర్సిటీ ప్రతినిధులతో మాట్లాడి, సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ముఖరమ్ మాట్లాడుతూ, కేవలం రూ. 5 లక్షలకే విదేశాల్లో విద్యనభ్యసించడానికి అడ్మిషన్లు పొందవచ్చని చెప్పారు. సంబంధిత ఫైనాన్స్ కంపెనీల సహకారంతో అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. వివరాలకు జియో 7ప్లై వెబ్‌సైట్ తోపాటు సెల్ నంబర్ 88188 10711లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో హజ్ మాజీ డైరెక్టర్ సయ్యద్ ఇర్ఫాన్, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జమీలొద్దీన్, బీఆర్ఎస్ నేత షౌకత్ అలీ, జియో 7 ప్లై ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఎండీలో ఉచిత వైద్య శిబిరం

తిమ్మాపూర్, ఏప్రిల్13: ఎల్ఎండీ కాలనీలో శ్రీ చైతన్య డిఫెన్స్, స్పోర్ట్స్ అకాడమీలో శరత్ మ్యాక్స్ విజన్, కేశవ ఈఎన్‌టీ, కేకే డెంటల్ హాస్పిటల్స్ వైద్య సిబ్బంది శనివారం 192 మంది డిఫెన్స్ శిక్షణ అభ్యర్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే ఆర్మీ, డిఫెన్స్ రంగాల్లో రాణించడానికి ఆరోగ్యపరమైన అవగాహన కల్పించారు.విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి, డీన్ జగన్‌మోహన్‌రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్, డిఫెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్‌రెడ్డి, లైబ్రెరియన్ గొంటి రమేశ్, పీడీ మహిపాల్ రెడ్డి, సునీత, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈజీఎస్ అమలు బాధ్యత పంచాయతీలదే

కలెక్టరేట్, ఏప్రిల్ 13: ఉపాధిహామీ పథకం కింద చేపడుతున్న వివిధ పనుల అమలుతో పాటు హాజరయ్యే కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించే బాధ్యత గ్రామ పంచాయతీలదేనని పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ సందీప్‌కుమార్ సుల్తానియా స్పష్టం చేశారు. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పర్యవేక్షణలో ఉపాధి హామీ పనులు జరుగగా, కూలీలకు అవసరమైన సౌకర్యాలు కూడా ఆ శాఖనే కల్పించేంది. గతేడాది నుంచి ఉపాధి పనులపై పంచాయతీలకే అజమాయిషీ కల్పించింది. సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులు నేరుగా పంచాయతీ ఖాతాలో జమ చేయనున్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు.

దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తున్నది

తెలంగాణచౌక్, ఏప్రిల్ 13: బీజేపీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందారెడ్డి ఆరోపించారు. నగరంలోని యూనియన్ కార్యాలయం (ముకుందలాల్ మిశ్రా భవనం)లో 'రాజ్యాంగాన్ని రక్షించుకుందాం –ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం' అనే అంశంపై శనివారం యూనియన్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో మాట్లాడారు. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐతో దాడులు చేయిస్తూ కక్షసాధింపులకు పాల్పడుతున్నదని విమర్శించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజేశం, శ్రీనివాస్, రాజమల్లు, రవి, శంకర్, రమేశ్, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రజినీకాంత్

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

కలెక్టరేట్, ఏప్రిల్ 13: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, మెస్ బిల్లులు, డైట్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజినీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా మూడో మహాసభ ఘనంగా సిరిసిల్లలోని శివాని డిగ్రీ కళాశాలలో జరిగింది. ముందుగా స్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో కూడిన ఎస్ఎఫ్ఐ జెండాను జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ ఆవిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న రూ.7800 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు మనోజ్, రాకేశ్, సహాయ కార్యదర్శి కళ్యాణ్, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

మండల కేంద్రంలో మాట్లాడుతున్న మత్స్యసహకార సంఘం నాయకులు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 13: మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై, మాట్లాడారు. మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలన్నారు. అన్నపూర్ణ, రాజరాజేశ్వర ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ చొప్పరి రామచంద్రం, లక్ష్మణ్, ఆంజనేయులు, రామచంద్రం, రమేశ్ ఉన్నారు.

అంబేద్కర్ జయంత్యుత్సవాలు

వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్ రజినీ, అధ్యాపకులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 13: తంగళ్లపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం అంబేద్కర్ జయంత్యుత్సవాలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇక్కడ ప్రిన్సిపాల్ రజినీ, వైస్ ప్రిన్సిపాల్ సుధా సింధు, ఎన్ఎస్ఎస్ అధికారి వాణిశ్రీ, అధ్యాపకులు, విద్యార్థినులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

గంభీరావుపేట, ఏప్రిల్ 13: కోళ్లమద్దిలో భక్తాంజనేయస్వామి, శివపంచాయతన నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు శనివారం ముగిశాయి. మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో వేడుకలు నిర్వహించారు. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ